## అనుగత చట్ట నిర్మాణ కమిటీ (రూల్ 260 నుండి 264)

సంక్షేమరాజ్యంలో ప్రభుత్వ కార్యకలాపాలు అనుదినం పెరుగుతూనే ఉంటాయి. తత్ఫలితంగా పాలనా యంత్రాంగం తన విధులను సాఫీగా నిర్వహించటానికి వీలుగా కార్యకలాపాల ప్రతి అంశాన్ని క్రమబద్ధం చేసేందుకు కొత్త చట్టాల ఆవశ్యకత ఏర్పడుతుంది. పార్లమెంటరీ ప్రజాస్వామ్య వ్యవస్థలో శాసనాలకు సంబంధించిన ప్రతి విషయాన్ని సవివరంగా పరిశీలించేందుకు శాసనసభకు తగినంత సమయం ఉండదు. అంతేగాక నేటి శాసనాంశాలు అనేక సాంకేతిక వివరాలతోను, అర్థగణాంకాలతోను క్లిష్టతరమై ఉన్నాయి. అందుచేత ఆ శాసనసభ సిద్ధాంతాన్ని రూపొందించి దానిపై వివరాల నిమిత్తం నిబంధనలు, నియమాలను, కార్యవిధాన వివరాలను రూపొందించుకోటానికి కార్యనిర్వాహక శాఖకు అధికారాన్ని యిస్తూ ఆ చట్టంలో నిర్దేశాన్ని ఏర్పాటు చేస్తారు. ఈ పద్ధతినే అనుగత చట్ట నిర్మాణం అంటారు. చట్టంలో పొందుపరచిన విధానపు పరిధులలో శాసనసభ విధానాన్ని అమలు జరిపే నిమిత్తం కార్యనిర్వాహక వర్గం అనగా ప్రభుత్వ శాఖలు నియమాలను రూపొందిస్తాయి.

రాజ్యాంగ చట్ట నిర్దేశాలననుసరించి గాని లేదా ఏదేని చట్ట నిర్దేశాల క్రిందగాని రూపొందించిన ప్రతి నియమాన్ని లేక నిబంధనను, వాటిని రూపొందించిన వెంటనే శాసనసభ సమక్షంలో ఉంచాలి.

ఆ విధంగా రూపొందించిన నియమం, నిబంధన, ఉపనియమం మొదలైన వాటిని ఉభయ సభల సమక్షంలో మంత్రి ఉంచుతూ ఆ మేరకు ఆ విషయాన్ని ప్రస్తావిస్తారు. రాజ్యాంగ చట్టం లేదా తత్సంబంధిత చట్టంలో నిర్దిష్ట పర్చినంత కాల పరిమితి, ఉభయ సభల కాల నిర్ణయం లేకుండా వాయిదా పడునంతలోపల, తర్వాత ప్రోరోగు చేయుటానికి పూర్వం పూర్తికావాలి. నిర్దిష్ట కాలపరిమితి ఆ రీతిగా పూర్తికానియెడల ఆ నిబంధన, ఆ నియమం, ఉపనియమం, ఉప నిబంధన మున్నగు వాటిని తరువాతి సమావేశ కాలంలో ఆ కాలపరిమితి పూర్తి అయ్యేవరకు వాటిని మరల ఉభయసభల సమక్షంలో ఉంచాలి.

ఆ నిబంధన, నియమం, మొదలైన వాటిని పొందుపర్చిన ఉత్తర్వులను సభా సమక్షమందు ఉంచిన తర్వాత ఏ సభ్యుడైనా వాటిలో వేటికైనా సవరణలను సూచిస్తూ నోటీసు ఈయవచ్చు. అట్టి నియమాలను సవరించే నిమిత్తం యిచ్చిన ప్రతిపాదనల నోటీసులను సభాపతి అనుమతించాలి. ఆ సవరణలు నియమావళికి అనుగుణంగా ఉండాలి. సభాపతి సభా నాయకునితో సంప్రదించి అట్టి నియమం, నిబంధన, ఉప నిబంధన మున్నగువాటికి సంబందించిన సవరణను పరిశీలించుటకు మరియు ఆమోదం తెలుపుటకు ఒక రోజునుగాని లేదా రోజులో కొంత సమయాన్ని గాని కేటాయించవచ్చు. సభ ఆమోదించిన విధంగా ఆ నియమావళిని, నిబంధనావళిని సవరించి నట్లయితే వాటి ప్రతిని సభాసమక్షంలో ఉంచాలి.

## అనుగత చట్టనిర్మాణ కమిటీ ఏర్పాటు : (రూల్ 261)

అనుగత చట్ట నిర్మాణ కమిటీలో పన్నెండు మంది సభ్యులు ఉంటారు. అందులో శాసనసభ సభ్యుల నుండి సభాపతి నామనిర్దేశము చేసిన తొమ్మిదిమంది సభ్యులూ, శాసనపరిషత్తు నుండి చైర్మన్ నామనిర్దేశము చేసిన ముగ్గురు సభ్యులూ ఉంటారు.

## విధులు : (రూల్ 260)

నియమములు లేదా ఉత్తర్వులను పొందుపర్చిన ప్రకటనలను ఉభయసభల సమక్షమందుంచిన యెడల, వాటిని కమిటీ పరిశీలించాలి. అనుగత చట్టనిర్మాణ కమిటీ కార్యనిర్వాహక ప్రభుత్వ శాఖలు రూపొందించిన ప్రతి ఉత్తర్వును పరిశీలించి నియమావళిని రూపొందించేందుకు ప్రదానం చేసిన అనుగత చట్ట నిర్మాణాధికారాన్ని వినియోగించటంలో ప్రభుత్వశాఖ పరిధులను అతిక్రమించిందా లేదా అన్న విషయాలను పరిశీలిస్తుంది.



# 13

## ఆంధ్రప్రదేశ్ శాసన సభ కార్య విధానం సంపుటి

## అనుగత చట్ట నిర్మాణ కమిటీ




ఆంధ్రప్రదేశ్ శాసన మండలి
సచివాలయం, వెలగపూడి, అమరావతి.